ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office: Three Lines—72124
Phone: Editorial—72137

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్ 249 వెం.మీ. వరకు వెం.మీ.	14	4.40
కంట్రాక్టు 250 వెం.మీ.	12 శాతం	3.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు వెం.మీ.		4.40
ప్యానల్స్ క్యాజువల్		86.00
కంట్రాక్టు 120 ప్యానల్స్	12 శాతం	27.50

(పరోక్షపన్ను 20% అదనం)
వివరాలకు :— అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఉలన్ బ్లాంకెట్లతో
చలిని పారద్రోలండి!
షార్ప్ మరియు మఫ్లర్లు సరసమైన ధరలకు లభిస్తాయి:
ఛోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
జూబ్లీ పోస్టాఫీస్ ఎదుట
సర్దార్ గట్టి, హైదరాబాదు. ఫోను 41432
సాధన టెక్స్‌టైల్ మిల్స్ (వి) లిమిటెడ్
కొంటాయి వారి ప్రత్యేకింపబడిన షోరూమ్

సంపుటి: 16 సంచిక 37 * సికిందరాబాద్ 8-11-1975 శనివారం * 6 పేజీలు 25 పైసలు

సుప్రీంకోర్టులో ఇందిరాగాంధీ అపీలు గెలుపు

లోక్‌సభకు ఎన్నిక చెల్లుతుందని న్యాయమూర్తుల ఏకగ్రీవ తీర్పు

39వ రాజ్యాంగ సవరణ చట్టంలో 4వ క్లాజు అక్రమమని కోర్టువేత

న్యూఢిల్లీ, నవంబర్ 7 (యు.ఎన్.ఐ. పి.టి.ఐ)

1971లో రాయ్‌బరేలీ నియోజకవర్గంనుండి లోక్‌సభకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లుతుందని సుప్రీంకోర్టునేడు ఏకగ్రీవంగా తీర్పుచెప్పినది.

ఈ విషయంలో అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ సంబంధమైన బెంచి నేడు తీర్పు చెప్పినది. శ్రీ రాజ్‌నారాయణ్ క్రాస్ అపీలును కూడా కోర్టు కొట్టివేసినది.

అయితే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని లోక్‌సభ స్పీకర్ ఎన్నికను కోర్టులపరిధిలనా పరిధినుండి తొలగిస్తూ రాజ్యాంగం 329-ఎ ఆర్టికల్‌లో ప్రవేశపెట్టిన నాలుగవక్లాజుమాత్రం చెల్లదని కోర్టు నిర్ణయించినది.

గట్టి బందోబస్తు ఏర్పాట్లు ఉన్న కారణంగా ఈ తీర్పు వినిపించిన ప్రధాన న్యాయమూర్తి కోర్టులోకి పిల్లలు పరిపోయినంత మందిని మాత్రమే రానిచ్చారు. ప్రధాని న్యాయవాది శ్రీ అశోక్‌సేన్, అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే, సొలిసిటర్ జనరల్ శ్రీ అలిక్ నారాయణన్లు, కోర్టులో హాజరైనారు. ప్రతివాది శ్రీరాజ్‌నారాయణ్ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ కోర్టుకు రాలేదు. ఆయన సహచరుడు శ్రీ జె.పి. గోయల్ కోర్టులో హాజరైనారు.

ఉదయం సరిగా 10-30 గంటలకు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే తమ తీర్పును చదవడం ప్రారంభించారు. శ్రీ రే శ్రీమతి గాంధీ ఎన్నిక చెల్లదనాలు అవుతుందని నిర్ణయించడమేగాక నాలుగవ క్లాజుమినహా రాజ్యాంగం 39వ సవరణ కూడా చెల్లుతుందని ప్రకటించారు. ఈసవరణ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్ ఎన్నికను కోర్టుల పరిధి నుండి తప్పించినది. అయితే శ్రీ రే ఈ ఆర్టికల్‌లోని నాలుగవ క్లాజు చెల్లదన్నారు. ఈ క్లాజు చట్టంలో నిమిత్తం లేకుండా ప్రధాని శ్రీమతి గాంధీ ఎన్నికను చెల్లదనాలు చేయడానికి ఉద్దేశించినది.

రాజ్యాంగం 39వసవరణ రాజ్యాంగం మౌలిక వ్యవస్థను విన్నాలిన్నంచేసిందన్న శ్రీ రాజ్‌నారాయణ్ వాదాన్ని మాత్రం శ్రీ రే అంగీకరించలేదు.

న్యాయమూర్తి శ్రీ హెచ్.ఆర్. ఖన్నా కూడా అలహాబాద్ హైకోర్టు తీర్పుపై ప్రధాని శ్రీమతి గాంధీ అపీలును ఆమోదించారు.

రాజ్యాంగ 39వ సవరణ ప్రజాస్వామ్యానికి అత్యావశ్యకమైన న్యాయ స్వేచ్ఛాయుతమైన ఎన్నికల సూత్రానికి, తత్కారణంగా రాజ్యాంగ మౌలికవ్యవస్థకు భంగకరంగా ఉన్నకారణంగా చెల్లనేరదని ప్రకటించారు.

రాజ్‌నారాయణ్ క్రాస్ అపీలును శ్రీ రేతోపాటు శ్రీ ఖన్నాకూడా కొట్టివేశారు. శ్రీ ఖన్నా 39వ సవరణలోని నాలుగవ క్లాజుగురించి మాత్రమే తమ అభిప్రాయం ప్రకటించారు. తక్కిన భాగాలకు సంబంధించి ఏ కేసుతో నిమిత్తంలేదు గనుక వాటిపై అభిప్రాయం తెల్పడంలేదన్నారు.

న్యాయమూర్తి శ్రీ కె. కె. మాథ్యూ కూడా రాజ్యాంగం 39వ సవరణ చెల్లదనే అభిప్రాయం ప్రకటించారు. లోక్‌సభకు ప్రధాని ఎన్నిక చెల్లుతుందని ప్రకటించి శ్రీ రాజ్‌నారాయణ్ క్రాస్ అపీలును ఆయనకూడా తోసివేశారు.

1975-వ సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్య సవరణచట్టం చెల్లుతుందనే విషయములో శ్రీ మాథ్యూకూడా శ్రీ రేతో ఏకీభవించారు. అందువేత అపెక్షితుడు ప్రతిపక్షానికి గల అవకాశాలను పరిశీలించి ఆయన తమ తీర్పును చదవడం ప్రారంభించారు.

న్యాయమూర్తి శ్రీ హెచ్.ఆర్. ఖన్నా తమఎన్నికల ప్రయోజనాలకోసం వినియోగించుకున్న దోషానికి పాల్పడలేదని అన్నారు.

కొందరు పార్లమెంటు సభ్యులు శాసనాలలో ఉన్నంతమాత్రాన ఈ చట్టాలను ఆమోదించిన పార్లమెంట్ సమావేశం చెల్లదనడానికి వీలులేదని ఆయన అన్నారు.

న్యాయమూర్తి శ్రీ వేగ్ కూడా రాజ్యాంగము 39వ సవరణ చట్టరీత్యా సమ్మతం కాదని ప్రకటించారు. ప్రధాని ఎన్నిక. 1974లో 1975 లో ప్రజా ప్రాతినిధ్యచట్టానికి చేసిన సవరణలు చెల్లుతాయన్నారు. అలహాబాద్ హైకోర్టు తీర్పును ఆయన కూడా కొట్టివేశారు.

శ్రీతంత్రమూర్తి తమతీర్పులోరాజ్యాంగ 329-ఎ ఆర్టికల్ నాలుగవ క్లాజుప్రవేశపెట్టడం, సమానత్వ హక్కుకు, చట్టబద్ధమైనపాలన విధానానికి విరుద్ధమనిఅంటూ దాన్ని కొట్టివేశారు.

ప్రజాప్రతినిధుల చట్టానికి 1974, 1975 సంవత్సరాలలో జరిగిన సవరణలు, ప్రధాని ఎన్నిక చెల్లుతాయని ఆయన తీర్పులో ప్రకటించారు.

548 పేజీల తీర్పు

ఈ కేసు తీర్పు మొత్తం 548 అరటూపు పైజా పేజీలు ఉన్నది. తీర్పును నెక్కోలోస్టెయిల్ చేసారు. అందరి కన్నా శ్రీ జగ్ తీర్పు ఎక్కువగా 291 పేజీలు ఉన్నది. శ్రీ ఖన్నా 98పేజీలు. శ్రీ రే.90 పేజీలు శ్రీ మాథ్యూ 74పేజీలు శ్రీతంత్ర మూర్తి 55 పేజీలు తీర్పు వ్రాసారు.

న్యాయమూర్తులు ఐదుగురు తమ తీర్పులను పూర్తిగా చదువలేదు. అక్కడక్కడా ముఖ్యమైన భాగాలను మాత్రం చదివారు. రాజ్యాంగపరంగా ఎంతో ప్రాధాన్యత సంబంధమైన అంశాలు మాత్రమే చదివారు. ఉదయం 10-30కి

(మిగతా 2వ పేజీలో)

ప్రధాని నివాసం వద్ద కోలాహలం

న్యూఢిల్లీ, నవంబరు 7 (పి.టి.ఐ)

నేడు తెల్లవారుజామునుండే ప్రధాని నివాసంవద్దకు కాంగ్రెస్ వలంటీర్లు, విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఇతరులు పెద్ద సంఖ్యలో తరలిరావడం ప్రారంభించారు.

ప్రధాని నివాస సమీపంలో ఎత్తయిన వేదిక ఒకటి నిర్మించారు. రేగాలు వేశారు. వాలారాష్ట్రాలముఖ్యమంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు తరలి ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు.

తీర్పులు వినిపించబోయే సమయానికి వందలాదిమంది జనం సుప్రీంకోర్టు పరిసరాలలోకూడా ప్రోగయ్యారు. పార్లమెంట్ సభ్యులు పెద్ద సంఖ్యలోరావడం ప్రారంభించారు.

బంగ్లాదేశ్ సైనిక శాసనాధికారి బాధ్యత ప్రెసిడెంట్ సయెమ్ స్వీకారం

కలకత్తా, నవంబరు 7 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ సూత్రధారుడు శ్రీ కె. ఎస్.ఎం. సయెమ్ నేటిరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ దేశంలో సైనికశాసనం కొనసాగుతుందనీ సైనికశాసనం ప్రధానపాలనాధికారి పదవీబాధ్యతలను తానే నిర్వహిస్తానని ప్రకటించారు. ఈ విషయంలో తనకుసహాయంచేయడానికై త్రివిధదళాల ప్రధానాధికారులు మేజర్ జనరల్ జియా ఉర్‌రహ్మాన్, కమాండర్ ముష్రఫ్‌హుస్సేన్ ఎయిర్ వైస్‌మార్షల్ జి.ఎం.కవాల్‌ల పేర్లు పెద్ద సంఖ్యలోరావడం ప్రారంభించారు.

కారిగా పనిచేసారు పాలనాధికారులను నియమించినట్లు ఆయన తెలియచేశారు. పాలనావ్యవహారాలలో ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికై ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఒక సంప్రదింపుకమిటీని నియమించారు.

రాజకీయంగా, సైద్ధాంతికంగా విన్నాలి ప్రాయాలు కలిగి ఉన్న కారణంగా కారాగారం పాలైన నాయకులను, ఇతరులను త్వరలో విడుదల చేస్తామని ప్రెసిడెంట్ సయెమ్ తన రేడియో ప్రసంగంలో ప్రకటించారు.

అంతకు కొద్ది నిముషాల ముందే మాజీ అధ్యక్షుడు ఖోండకర్ ముష్తాక్ అహ్మద్ రేడియోలో ప్రసంగించారు.

శ్రీ ఖోండకర్ ముష్తాక్ అహ్మద్ తనకు సంపూర్ణ ప్రజాదరణ ఉన్న తరుణంలో పదవి నుండి వైదొలగి తనకు ఈ పదవిని అప్పగించారనీ ఆయన అత్యుత్సాహపడనే కాదు ఈ పదవీ బాధ్యతలను స్వీకరించాలనీ ఆయనత్యాగనిరతి ఎంతైనా ప్రశంసనీయమనీ సయెమ్ తన ప్రసంగంలో అన్నారు.

తాను విన్న ఈ పదవిని స్వీకరించినప్పటి పరిస్థితులను ఆయన వివరించారు దేశంలో శాంతిభద్రతలను ప్రజాస్వామ్య సోపానాన్ని పునరుద్ధరించి తీరతానని ఆయన ప్రకటించారు. స్వతంత్రమైన ఆధార పడగలిగిన ఆర్థిక వ్యవస్థలేదనీ జాతీయ ద్రవ్యాన్ని నిర్మూలించాలనీ అట్టి స్థితి పాదించాలంటే వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో అధికంగా ఉత్పత్తిచేసి దరల పోకడలో నిలకడ తీసుకొని రావాలనీ ఎగుమతులు పెంచి విదేశీ మారకాన్ని అధికంగా ఆర్జించాలని ఆయన అన్నారు.

విద్యార్థులలో యువజనులలోనూతనోత్సాహాన్ని కర్తవ్యదీక్షనూ రేకెత్తించవలసిన అవసరమనీ చెప్పి ప్రెసిడెంట్ సయెమ్ తన ప్రసంగాన్ని ముగించారు.

పూర్వాధ్యక్షుడు ఖోండకర్ ముష్తాక్ అహ్మద్ అంతకుముందు అదే రేడియో కేంద్రంనుండి ప్రసంగిస్తూ దేశంలో విప్లవ సంపూర్ణమైన మద్దతుతో పరస్పైనికదలాలు "అయస్కృతంగా" ఈ విప్లవాన్ని తెచ్చాయనీ అధ్యక్షుడుగా తానేకొనసాగాలని ప్రజలుకోరుకున్నప్పటికీ ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో దేశాన్ని పాలించడానికి రాజకీయ పార్టీలతో సంబంధంలేనివ్యక్తం ప్రముఖుడు కర్ర పారని అవసరమనేనమ్మకంతో తాను పైదొలగానని పేర్కొన్నారు. నిష్పక్షపాత వైఖరికి, ధైర్య సాహసాలతో న్యాయనిర్ణయానకు ఖ్యాతివడసిన మన ప్రధాన న్యాయమూర్తి దీనికి అన్నివిధాల తగిన వ్యక్తిఅని అన్నారు.

మేజర్ జనరల్ జియావుర్‌రహ్మాన్ తాను సర్వసైన్యాధిపతి పదవినిచేపట్టినట్లు నేటి ఉదయం జేసినప్రకటన సంతప్త తామగాచేసిన ప్రకటన యేనని మాతనాధ్యక్షుడు సయెమ్. మాజీ అధ్యక్షుడు ఖోండకర్ ముష్తాక్ అహ్మద్ నేటిరాత్రి రేడియోలోచేసిన ప్రసంగాలవల్ల వృత్తమయింది.

ప్రత్యర్థివర్గాలమధ్య తుపాకికాల్పులు, తర్జనలు చెలరేగిన మూలంగా ఢాకా జిల్లాలో నారాయణగంజ్, రామ్నా, పీర్‌పూర్, మహమ్మదీపూర్, షేక్‌గాంజ్, బందర్ ప్రాంతాల్లో నేటి రాత్రి పదకొండు గంటల నుండి తెల్లవారేవరకు కర్ఫ్యూ విధించారు.

మైమన్‌సింగ్, పాబ్నా జిల్లాలో సైనికులు, పోయిదులయిన స్వతంత్ర సేవకుల దళాలు, పోలీసుల మధ్య జరిగిన పోరాటంలో పెక్కు మంది మరణించినట్లు తెలిసింది.

నాలుగు రోజుల పర్యటనకొరకు ఖాలిద్ ముషర్రఫ్ ఢాకా తెలియడం లేదు. పర్యటనలో ఆయన మరణించిఉండాలనీ, అలా కాకపోతే ఆయన అజ్ఞాతవాసంలోకి వెళ్ళి యుంటారనీ ఇక్కడ రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

ఢాకా కైదులో పదింతలయిన నాయకులలో బంగ్లాదేశ్ రెడ్‌క్రాస్ మాజీ అధ్యక్షుడు గాజీ గులామ్‌ముస్తఫా కూడా ఉన్నారని తెలిసింది.

కమ్యూనికేషన్లు తెగతెంపులు

ఇవాళ ఉదయం 11-30 గంటల తర్వాత బంగ్లాదేశ్ రేడియో తిరిగిమొదలు

(మిగతా 2వ పేజీలో)

సహారాలో శాంతి యాత్రికుల అటకాయింపు

స్పానిష్ సహారా, నవంబర్ 7

శాంతి యాత్ర కొనసాగింపు స్పానిష్ సైన్యాలు తుపాకి కాల్పులకు గురికావాలా లేక మరి కొంత కాలం అక్కడే ఇవ చేయాలా అనే విషయం తేల్చుకోలేక వేలాది మంది మొరాకో శాంతి యాత్రికులు రాజధాని నుండి ఆజ్ఞలకోసం ఎదురు చూస్తున్నారు.

శాంతి యాత్రికులు అడుగుముందుకు వేస్తే కాల్పులేయడానికి స్పెయిన్ సైనికులు సర్వసన్నద్ధంగా ఉన్నారు.

శాంతి యాత్రికులపై కాల్పులజరిపితే మొరాకో దళాలు ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవలసివస్తుందని మొరాకో స్పెయిన్‌ను హెచ్చరించినది.

సహారా స్వాతంత్ర్య సంపదన గెరిల్లాలు. మొరాకో సైనికులతో తలపడి పోరాటం సాగిస్తున్నట్టు పారిస్‌నుండి వార్తలు వస్తున్నాయి.

సుమారు 50వేలమంది మొరాకో శాంతి యాత్రికులు విన్నదే సహారాలో ప్రవేశించారు. స్పెయిన్ ఆధీనంలోని ప్రాంతంలో సైనికులు వారిని అటకాయించారు.

గోదావరిజలాలపై ఆంధ్ర మధ్యప్రదేశ్ ఒప్పందం

అదనంగా చెరి 300 టి. ఎం. సి. నీరు

వినియోగించుకోవడానికి అవకాశం

న్యూఢిల్లీ, నవంబర్ 7 (పి.టి.ఐ)

గోదావరినదీజలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్‌ల మధ్య ఒప్పందం జరిగింది.

ముఖ్యమంత్రులు శ్రీ కె. వెంగళరావు శ్రీ పి. సి. సేఠీ చర్చలు ప్రారంభించిన వరిహేను నిముషాలలోనే ఒక అంగీకారానికి వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో కర్ణాటక,మహారాష్ట్రలతో ఇదివరకే ఒప్పందం జరుగుతున్నది.

ముఖ్యమంత్రి వెంగళరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "మధ్యప్రదేశ్‌తో మా వివాదం ముగిసింది". అని అన్నారు. వెంటనే శ్రీ పి.సి. సేఠీ వైపు చూచి "మాకు ఇద్దరికి సంతోషంగా ఉంది" అని అన్నారు.

పోతంపాడు జలకట్టల నిర్మాణాన్ని దిగువన గోదావరి నదిపై ఉనందులపై ఉభయ రాష్ట్రాలు కొత్తప్రాజెక్టులు నిర్మించుకొని చెరి మూడు వందల కతకోటి ఘనపుటడుగులు నీరు అదనంగా వినియోగించుకోవడానికి ఈ ఒప్పందం ద్వారా అవకాశం అయింది.

ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల మధ్య అంగీకారం జరిగిన మేరకు పూర్తి రిజర్వాయర్ స్థాయికి ఇప్పుడున్న ప్రాజెక్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు నేరు సూత్రప్రాయంగా అంగీకరించాయి.

నిర్మాణ వ్యయాన్ని, ప్రయోజనాలను న్యాయంగా పరిహరించడం జరుగుతుందనే ఎద్దతిపై ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాలు ఉమ్మడిగా నిర్మించుకోవడానికి గల అవకాశాలను పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు నిర్ణయించాయి.

ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన ప్రాజెక్టు నిర్మించి బదు శతకోటి ఘనపుటడుగుల నీరు వినియోగించుకోవడానికి మధ్యప్రదేశ్ సమ్మతించింది.

గోదావరి నది, ఉపనదుల జలాల వినియోగానికి, వీటి పారుదల ప్రాజెక్టులను శీఘ్రంగా నిర్మించి విస్తృతప్రాంతాలలో సేద్యం చేయడం ద్వారా రెండు రాష్ట్రాలకూ దేశానికి మేలుకలిగించాలన్న లక్ష్యంతో రెండురాష్ట్రాలముఖ్యమంత్రులు ఒప్పందంతుదుర్చుకున్నారనిపర్వలఅనంతరం జారీచేసిన అధికారప్రకటనలో తెలియచేశారు.

మధ్యప్రదేశ్ నీటిపారుదలశాఖామంత్రి ఉభయరాష్ట్రాల ఉన్నతాధికారులుకూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఈ సమస్యకు సంబంధించిన మొత్తం రాష్ట్రాల ప్రతినిధుల తుది సమావేశాన్ని కేంద్రవ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఈ నెల19వ తేదీన ఏర్పాటు చేస్తారు. మధ్యప్రదేశ్ లోగా ఈ వివాదంలో బదవరాష్ట్రమైన ఒరిస్సాతో చర్చలు జరుగుతుంది.

"మాకు సంబంధించినంతవరకు ఈ వివాదం ముగిసినట్టే మా ప్రాజెక్టుల నిర్మాణం వని ఇక చూసుకోవచ్చు. అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. వెంగళరావు అన్నారు.

ఉభయవియత్సామీల లీనీకరణకు ఒప్పందం

పైగావ, నవంబర్ 7 (ఎ.ఎస్.ఐ)

ఉత్తర, దక్షిణ వియత్నామీల లీనీకరణపై ఒప్పందం జరిగినట్టు నేడు అధికారికంగా ప్రకటించారు.

పత్రికా గోష్ఠికి హాజరు కావాలని జర్నలిస్టులకు పంపిన ఆహ్వానంలో ఈ అంశం వెల్లడైనది. ఉభయవియత్నామీల లీనీకరణమగూర్చి పత్రికా గోష్ఠిలో ప్రకటిస్తారని ఆ ఆహ్వానంలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో పరిణామాల పట్ల ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 7 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్‌లో పరిణామాలపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు.

ఎ.ఐ.సి.సి. ఏర్పాటు జేసిన రాష్ట్రాల ముఖ్య మంత్రులు. కేంద్ర మంత్రులు. కాంగ్రెస్ కార్యవర్గసభ్యుల సమావేశంలో మాట్లాడుతూ ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం భారతదేశ విధానం కాదని ఐనప్పటికీ పొరుగు దేశంలో పరిణామాలపట్ల ఆందోళన వ్యక్తం చేయక తప్పడంలేదని ఆమె అన్నారు. యీ ప్రాంతపు సుస్థిరతకు భంగం కలిగిందనని భయన్నాలు జరుగుతున్నట్టు ఆమె చెప్పారు.

పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చెప్పాలని కాంగ్రెస్ వాదులకు ఆమె హితవు చెప్పారు.

ప్రధానికి మద్దతు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 7 (యు.ఎన్.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంపట్ల కాంగ్రెస్‌పార్టీ నేడు సంపూర్ణ విశ్వాసాన్ని పునరుద్ఘాటించినది.

శ్రీమతి గాంధీ గెలిచినందుకు గాను ఆమెను అభినందించడానికి ఏర్పాటైన సభలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బరువా ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది. శ్రీమతి గాంధీ ఈ సభకు హాజరు కాలేదు.

కేంద్ర మంత్రులు. వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్య మంత్రులు కొందరు పార్లమెంట్ సభ్యులు ఈ సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం రేపు ఉదయం జరుగుతుంది.

విజయం పట్ల ఉప్పొంగరాదని ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 7 (యు. ఎన్. ఐ)

విజయం లభించినప్పుడు ఉప్పొంగిపోవడంగాని పరాజయం ఎదురైనప్పుడు దిగులు చెందడంగాని తగదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడఅన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రధానికి అనుకూలంగా వెలువడిన తర్వాత ప్రధానిగృహం వద్దకు ఉరేగింపుగా వచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆమె పైవిషయం చెప్పారు.

తెలంగాణాలో పాడిపరిశ్రమాభివృద్ధికి 28కోట్ల ఆర్థికసహాయం

ప్రపంచబ్యాంకుతోచర్చలుజరుపుతున్నట్టు

మంత్రి వెంకట్రామరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 7

తెలంగాణాప్రాంతంలోపాడిపరిశ్రమను విస్తృతంగా అభివృద్ధిపరచడానికి ప్రపంచ బ్యాంకునుండి 28 కోట్లరూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

ఈ సందర్భంగాసంప్రతింపులు జరుగుతున్నాయనీ రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు సహాయం లభించే అవకాశం ఉన్నదని గ్రామీణ అభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

ఈ పథకాన్ని అమలు పరచడంవల్ల ఇంటివగరాల పాల అవసరాలు తీర్చగలు గడమేకాక రాష్ట్రపాడిపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ కొంటాయి, మద్రాస్, కలకత్తా వంటి నగరాలకు పాలను సరఫరా చేయగలుగుతుందని ఆయన తెలిపారు.

డచ్ సహాయంతో రాయలసీమప్రాంతంలో కోటి రూపాయల ఖర్చుతో కూడుకొన్న పథకాన్ని అమలు పరుస్తారని ఆదోని నమీపంలోకల బనవాసిలో ఈ పథకం అమిత్వంలోకి వస్తుందని దీనిలోభాగంగా సంధ్యాలలో పశుపోషణం పథకపీర్యం బ్యాంకును ఏర్పాటు చేస్తారని మంత్రి చెప్పారు. విశాఖపట్టణంవద్ద 77 అడుగుల ఖర్చుతో కూడుకొన్న పశువుల అభివృద్ధి క్షేత్రాన్ని స్విట్జర్‌లాండ్ సహాయంతో ఏర్పాటు చేస్తున్నారనిస్విట్జర్‌లాండ్‌నుండి 27 లక్షల రూపాయల సహాయం లభిస్తుందని దీనిక్రిందకూడా పశుపోషణం పథకం పీర్యంబ్యాంకును ఏర్పాటు చేస్తారని. విశాఖపట్టణం క్షేత్రంలో పెంచే పాడి పశువులు ఒక్కొక్కటి పాడిసీజన్‌లో 18 వందల లీటర్లపాలు ఇస్తాయని దీని వల్ల విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలకు ప్రయోజనం కలుగుతుందని మంత్రి తెలిపారు.

రెండుకోట్ల రూపాయల ఖర్చుతో కడపజిల్లా ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసే పాలపొడిఫ్యాక్టరీలో 1977 ఏప్రిల్‌నుండి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. రోజుకు ఒకలక్ష ఇరవైవేల లీటర్ల పాలనుపొడిగా మార్చే ఉత్పాదకశక్తి ఈ ఫ్యాక్టరీకి

(మిగతా 2వ పేజీలో)

బంగాదేశ్‌లోని భారతీయుల సంక్షేమం

ఇండియా ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 7

బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయుల సంక్షేమంవల్ల భారతప్రభుత్వంనేడు ఆందోళన వ్యక్తం చేసినది. భారతీయులకు పూర్తిగా రక్షణకల్పించవలసిన బాధ్యత బంగ్లాదేశ్ అధికారులపై ఉన్నదని అధికారవర్గానికి అన్నారు.

హింసాకాండను అదుపులో పెట్టడానికి అధికారులు చర్యలుతీసుకోగలరనియన ఆశాభావం ప్రకటించారు.

మా పాఠకులకు మనవి

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ, జగన్నాయక్‌పూర్, యేసువారిస్ట్రీట్ నివాసి శ్రీ ఎస్.కృష్ణమూర్తి, న్యూస్ ఏజంటును కాకినాడకు మా దినపత్రికలు దక్కన్ క్రానికల్ (ఇంగ్లీషు), ఆంధ్రభూమి (తెలుగు)కి మా ఏజంటుగా నియమించాము. పాఠకులు తమకు కావలసిన పత్రికలకు మా ఏజంటును సంప్రదించ గోరుతున్నాము.

సర్క్యులేషన్ మేనేజర్

14వతేదీ శుక్రవారం బ్రహ్మాండమైనవిడుదల
ఉదయం ఆటతో ప్రారంభం!
గమనిక:- 14వ తేదీ శుక్రవారం సుదర్శన్ 35 ఎం.ఎం.లో 5 ఆటలు
ఉ. 8-30, 11-30, 2-30, 6-15, 9-30.

శ్రీకృష్ణ విజయం
గుణవంతుడు
అనుపమ ఫిల్మ్స్

అడ్వాన్స్ బుకింగ్:- రేపటి నుండి అన్నిథియేటర్లలోనూ రోజూ ఉ. 11 గంటలనుండి మ. 1 గంట వరకు సా. 4 గంటల నుండి 8 గంటల వరకు పైతరగతులకు కలదు.

పంచాంగం

శనివారం–నవంబరు 8

శ్రీమన్నారాయణ రాక్షసనామసంవత్సర శుభ కార్తీక శుక్ల పంచమి ఉదయం గం. 9–37 నిముల వరకు. తదుపరి షష్ఠి. నక్షత్రం పూర్వాషాఢ సాయంత్రం గం. 7–00 నిముల వరకు. తర్వాత ఉత్తరాషాఢ. వర్జ్యం రాత్రి గం. 3–24 నిముల నుండి గం. 5–05 నిముల వరకు.

దిన మంతయు సర్వసాధారణముగా అశుభము.

ఉదయము శ్రీకారంగ సంబంధ విషయములకు మాత్రమే శుభము.

మధ్యాహ్న సాయం సమయములు ఏ కార్య విషయములకూ శుభములు కావు. వ్యాపారపు ఒప్పందములు బహిరంగ సభలు శుభ పరిణామముల నీయజాలవు.

వ్యాపారరంగం:– వెండి బంగారములు, స్టాకులు షేర్లధర తగ్గును. నూనెలు, నూనె గింజలు ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, నవంబర్ 8

బీరూట్ పరిస్థితి

లెబనాన్ రాజధాని బీరూట్ నగరంలో కల్లోలం కొంత సమ్మదించి, తాత్కాలికంగా సద్దుమణిగింది – చెదురుమదురు తుపాకి కాల్పులు మినహా, వీధి పోరాటాలు ఆగిపోయాయి.– అంతమాత్రాన లెబనాన్ అంతర్యుద్ధం సమసిపోయిందనికాదు:– లెబనాన్ ప్రధాని రషీద్ కరామి గురువారం నాడు ఒక మాట అన్నారు:– బీరూట్ ఉత్తర ప్రాంతంలో ఒక నౌకనుండి ఆయుధాలు భారీగా దిగుతున్నాయనీ, సైన్యాలు సత్వరం వెళ్ళి నౌకనుండి ఆయుధాలు దిగకండా నివారించకపోతే తాను రాజీనామా చేయాలనుకుంటున్నానన్నారు:— సైన్యాలకు కనుచూపు మేర దూరంలోనే నౌక నుండి ఆయుధాలు దిగుతున్నాయట:– మిలిటరీవారు తమ విధిని సక్రమంగానిర్వర్తించి, వానిని నివారించలేకపోతున్నారన్నారాయన — మిలిటరీ వారి అశక్తతకు కారణాలేమిటో తనకు తెలియడం లేదన్నారు:– అంతబాహాటంగా ఆయుధాలు దిగుతుంటే సైన్యం నిస్సహాయంగా చూస్తూనే నాకుండాలి, లేదా ఆయుధాల చేరవేతను మౌనంగా ఆమోదిస్తూ ఉండాలి:– ప్రస్తుతం లెబనాన్‌లోని అయోమయ పరిస్థితులకు అదొక తార్కాణం:– కర్తవ్యం తోచని ప్రధాని రాజీనామా చేస్తానని బెదిరిస్తున్నారు.

ప్రస్తుతానికి బీరూట్ నగరంలో భీషణ పోరాటం ఆగిపోయిందేమోకాని, ఇటీవల వారాల తరబడి, అక్కడ ప్రబలమైన అంతర్యుద్ధం చెలరేగింది:– ప్రజలలో ఉభయ పక్షాలవారూ అత్యంతాధునికమైన మారణాయుధాలతో భీషణపోరాటంసాగించి, మొత్తంమీద నగరాన్ని దగ్ధపటలం చేసారు:– ఆ నగరం కన్నుమూసిందని ఆ మధ్య వార్తలు వెలువడినాయి:– క్రిందటి ఏప్రిల్ నుండి లెబనాన్ అంతటా అంతర్యుద్ధం కొనసాగుతున్నది:– వేల కోట్ల రూపాయల సంపదనాశనమైనది:– బీరూట్‌లోనిదారుణ అరాచకానికి తట్టుకోలేక అక్కడి విదేశీ వ్యాపార సంస్థలూ బ్యాంకులూ, తమ వ్యాపారాన్ని గ్రీస్ లోని ఏథెన్సుకు తరలించారు:– వీధుల లో బాహాటంగా హత్యలు:– ఎవరికీ ప్రాణ రక్షణ లేనిపరిస్థితి ఏర్పడింది:– చివరకు బీరూట్‌లోని వివిధ దేశాల దౌత్య కార్యాలయాలు సిబ్బందికూడా అక్కడినుండి పారిపోయారు:– అత్యవసరమైన విధులు నిర్వహించే ఇద్దరో ముగ్గురో సిబ్బంది మాత్రం ప్రతికార్యాలయం లోనూ మిగిలిపోయారు:– శాంతి భద్రతలను పునరుద్ధరించే కర్తవ్యాన్ని ప్రభుత్వం సైన్యానికి అప్పగించినది:– ఇటీవల ఇరు పక్షాల మధ్యా ఏర్పడిన నిర్బంధ ఒప్పందపరిధి అమలుజరిపే బాధ్యత సైన్యం మీద పడింది:– ఐతే సైన్యాన్ని పూర్తిగా వినియోగించడానికి ప్రధాని రషీద్ కరామి సంకోచిస్తున్నారు:– దానికి కారణం ఉంది:– సైన్యాధికారులలో అత్యధికులు క్రిస్టియన్లు:– వారి అభిమానం ఒక వర్గంవైపు మొగ్గింది:–

లెబనాన్ రాజకీయ వ్యవస్థ కొంచెం విచిత్రమైనది. అక్కడి ప్రజలను మూడు వర్గాలుగా విభజించవచ్చు:– క్రిస్టియన్లు, మియా ముస్లిమ్‌లు, సున్నీ ముస్లిమ్‌లు:– బాహుళ్యంగా ముస్లిమ్‌లు ప్రగతివాదులు:– అరబ్ జాతి అనుకూలురు:– ముస్లిమ్‌ల ధ్యేయాలకు క్రిస్టియన్లు వ్యతిరేకులు:– ఐనప్పటికీ ఉభయ పక్షాలవారూ ప్రభుత్వాధికారం పంపకం విషయంలో చిరకాలంగా ఒక నిర్ణయానికి వచ్చి, ప్రశాంతంగా కాలక్షేపంచేస్తూ వచ్చారు:– ఇటీవల కొన్ని కారణాలవలన ఇరు పక్షాల వారూ సంకుచితమార్గానికి తలపడ్డారు:– మళ్ళీ వాళ్ళలో వాళ్ళే తమ పూర్వపాటును గ్రహించి, ఒక సమన్వయ సమితి ఏర్పాటు చేసుకున్నారు:– సంప్రతింపులు కొనసాగించారు:– ఐనా ఒక అంగీకారానికి రాలేకపోయారు – ఇటీవలి ఉద్రేకాలకు ఒక ముఖ్య కారణం ఉంది:– జోర్డాన్ ప్రభుత్వం అక్కడి నుండి పాలస్తీనా కాందిశీకులను తరిమివేస్తే వాళ్ళందరూ మూకుమ్మడిగా లెబనాన్‌లో ప్రవేశించారు. అప్పటినుండి ఉద్రేకాలు ప్రారంభమైనాయి. అరబ్–ఇజ్రేలీ సంఘర్షణ లెబనాన్ లోకికూడా ప్రవేశించింది. వెనుకనుండి ముస్లిమ్‌లకు సిరియా, క్రిస్టియన్లకు ఇజ్రేల్ ఆయుధసహాయం అందచేస్తున్నాయి; విదేశాలజోక్యంవల్ల పరిస్థితులు మరింత విషమించాయి:– అంతర్యుద్ధాన్ని ఆసరాగా తీసుకొని ప్రధాని కరామిని పదవినుండి దించాలని ప్రెసిడెంట్ ఫ్రాంజియే పట్టులు పన్నుతుంటే ప్రెసిడెంట్‌ను ఊనాకుతో పదవీచ్యుతుని చేయాలని ప్రధాని ప్రయత్నిస్తున్నారు:– మొత్తంమీద లెబనాన్ అతి దయనీయమైన విషాద పరిస్థితిలో పడింది:– ఇదే పరిణామం కొనసాగితే దీని ప్రభావం పరిసర ప్రాంతాలకు ప్రసరిస్తుంది.

స్వాతంత్ర్యయోధులకు ఉచిత వైద్యసౌకర్యం: తిరుమలరావు హర్షం

హైదరాబాద్, నవంబర్ 7

స్వాతంత్ర్యయోధులకు ప్రభుత్వాసుపత్రులలో ఉచిత వైద్యసౌకర్యం కల్పించడంవల్ల రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ స్వాతంత్ర్యసమరయోధులవిభాగంకన్వీనర్ శ్రీ పి. తిరుమలరావు హర్షంప్రకటించారు.

ఈ మేరకు ఆయన ఒక ప్రకటనచేస్తూ స్వాతంత్ర్య యోధుల కుటుంబ సభ్యులకు కూడా ఈ సౌకర్యం వర్తింప జేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రెండువేలమంది కేంద్ర ఉద్యోగుల రిటైర్మెంటు

న్యూఢిల్లీ, నవంబరు 7 (హి.స.)

అత్యవసర పరిస్థితివల్ల సంక్రమించిన అధికారాల ఉపయోగించి గడచిన రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశాలు జారీచేసినట్లు దేశీయాంగశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న తమ మంత్రిత్వశాఖ పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన వెనువెంటనే ప్రధాని స్వయంగా ముఖ్యమంత్రులను ఈ విషయంలో హెచ్చరించిన లేఖ వ్రాశారని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

అత్యవసర పరిస్థితి కాలంలో దేశ పరిపాలనా స్థితిగతులవల్ల కమిటీ సభ్యులు తమ సంతృప్తిని ప్రకటించారు. రాజకీయ విభేదాలున్నప్పటికీ ఈ విషయంలో ప్రతి ఒక్కరికీ సంతృప్తి కలుగాలని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితి కాలంలో దేశంలో నెలకొన్న శాంతి, క్రమశిక్షణ కాస్త్వరితంగా ఉండేట్టుగా ప్రతివ్యక్తీ ప్రయత్నించాలనీ అప్పుడే మనదేశం త్వరితగతిని అభివృద్ధి సాధించగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

52 వేల మంది కేంద్రప్రభుత్వోద్యోగుల కేసుల పరిశీలన పూర్తి అయినదనీ 2016 మందిని రిటైర్ చేయడమైనదని మూడు వేలమంది ఐ. ఏ. యస్. అధికారులలో 625 మంది కేసుల పరిశీలన జరుగుతున్నదని కేంద్ర హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ టిమ్ మెహతా సభ్యులకు తెలియజేశారు.

రాష్ట్రాలనుండి 27 మంది ఐ.ఏ.యస్ అధికారులపై రిపోర్టులు వచ్చాయనీ 9 మందిని రిటైర్ చేయడమైనదనీ 18 మంది కేసులు పరిశీలనలో ఉన్నాయనీ ఆయన అన్నారు.

స్మగ్లింగుకు వ్యతిరేకంగా తీర్పులు తీసుకోకుండా ఉన్న అధికారులను వదిలివేస్తున్నారని కొందరు సభ్యులు విమర్శించారు.

30 సెప్టెంబరునాటికి 4 గురు ప్రథమ శ్రేణి, 12 మంది ద్వితీయ శ్రేణి, 88 తృతీయ శ్రేణికి చెందిన గజెటెడ్ అధికారులను రిటైర్ చేయడమైనదనీ 515 మంది అధికారులపై చర్యతీసుకోగా కొన్నారనీ, 125 మందిపై కేసులు పెట్టడం జరిగిందనీ 28 మందిని శిక్షించడమైనదనీ శ్రీమెహతా చెప్పారు.

నేటి సమావేశంలో జనసంఘ సభ్యులు శ్రీయుతులు ప్రకాశ్‌వీర్ శాస్త్రి, జనార్దన రావు జోషీ, సంస్థాకాంగ్రెస్ సభ్యులు శ్రీ వీరేంద్ర పాటిల్, మౌలానా ఇసాక్ సంభలీ (స్వతంత్ర) శ్రీ మోహన్‌ధారియా (ఇండిపెండెంట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అయిదుగురు సభ్యులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

విశాఖపట్టణం, నవంబర్ 7

విశాఖపట్టణంలోని విక్టోరియా ఆసుపత్రిలో ఒకస్త్రీకి ఇటీవల ఒకే కాన్పులో ఇద్దరు మగబిడ్డలూ, ఒక ఆడబిడ్డా జన్మించారు. తల్లీ, శిశువులూ ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు నిన్న చెప్పారు.

ముందిరాజ సంఘ సమావేశం

సికిందరాబాద్, నవంబర్ 7

ఈనెల 9వ తేదీ ఆదివారం ఉదయం 9–30 గంటలకు న్యూ బోయిగూడా (పాత జర్మాషెల్ డిపోవద్ద)గల కాంపౌండులో ముందిరాజ భవననిర్మాణంగురించి చర్చించడానికి సమావేశం జరుగుతుందని సంఘ కార్యదర్శి శ్రీ ఎం. ఆగయ్య తెలియచేశారు.

పుట్టపర్తికి ప్రత్యేక బస్సులు

విజయవాడ, నవంబర్ 7

ఈనెల 10వ తేదీ నుండి 26వ తేదీ వరకు విజయవాడ, మచిలీపట్నం, నూజివీడు, గుడివాడ, జగ్గయ్యపేటల నుండి పుట్టపర్తికి ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్.టి.సి. నిర్ణయించినది.

ప్రధానికి మద్దతుగా మెదక్‌లో ఊరేగింపు

మెదక్, నవంబర్ 7

ప్రధాని ఆర్థిక కార్యక్రమానికి మద్దతుగా ఆదివారంనాడు మెదక్‌లో ఒక ఊరేగింపు జరిగింది. స్వాతంత్ర్యయోధుడు శ్రీ చోళ లింగయ్యయాదవ్, జిల్లా కాంగ్రెస్‌సంఘం సభ్యుడు శ్రీ ఎస్. నరసింగరావుల ఆధ్వర్యంలో ఈ ఊరేగింపు జరిగింది.

అనంతరం జరిగిన బహిరంగ సభలో పార్లమెంట్‌సభ్యుడు శ్రీ మల్లికార్జున్, శ్రీ కె. నారాయణ్, శ్రీ విఠల్‌రెడ్డి, శ్రీ కొండా ఆంజనేయులు ప్రభృతులు ఉపన్యసించారు.

దక్షిణభారత గ్రామాధికారుల సమాఖ్య నియమావళి

విజయవాడ, నవంబర్ 7 (పి.టి.ఐ)

దక్షిణభారత గ్రామాధికారుల సమాఖ్య కార్యవర్గం ఒక సమావేశంలో సమాఖ్య నిబంధనావళిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమాఖ్య సర్వసభ్యసమావేశాన్ని వచ్చే నెల తిరుచిరాపల్లిలో ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. 1976 ఫిబ్రవరిలో దక్షిణభారత గ్రామాధికారుల సభను రాయపురంలో ఏర్పాటు చేయాలని కూడా కార్యవర్గం నిర్ణయించింది. ఈ సమావేశానికి తమిళనాడు గ్రామాధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. కె. దొరైస్వామి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో సమాఖ్య మౌలిక కార్యక్రమాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ దొరైస్వామి అధ్యక్షుడు, శ్రీ డి. సత్యనారాయణ కార్యదర్శి.

చిత్తూరు జిల్లా నీటి పారుదల పథకాలకు నిధులు

150 లక్షల ఆవశ్యకత

తిరుపతి, నవంబర్ 7 (పి.టి.ఐ.)

అయిదవ పంచవర్షప్రణాళికాంతానికి చిత్తూరుజిల్లాలో నిర్మాణం పూర్తికావలసిన చిన్నతరహా నీటిపారుదల పథకాలన్నిటినీ పూర్తిచేయడానికి 150 లక్షల రూపాయలు ఖర్చుచేస్తారు.

చిత్తూరుజిల్లాలో నీటివనరులు ఉన్నప్పటికీ అయినందున జిల్లాఅంతా వర్షాలపై ఆధారపడి వున్నది. ఈ పరిస్థితిని తొలగించడానికై చిన్న నీటిపారుదల పథకాలను చేపట్టడం ఎంతైనా అవసరం.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మేనేజిమెంట్ బోర్డు

హైదరాబాద్, నవంబర్ 7 (యు.ఎన్.ఐ)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మేనేజిమెంట్ బోర్డుకు ఈ దిగువ ఏడుగురు సభ్యులను గవర్నర్ శ్రీ ఓబుల రెడ్డి నామినేట్‌చేశారు. వారు: డాక్టర్ కె. ఎస్. కుమార్, ఎ.బాపిరెడ్డి, శ్రీమతి కె. ప్రభావతమ్మ, డాక్టర్ లింగయ్య, డాక్టర్ పి.ఎల్. నారాయణరావు, డాక్టర్ శ్రీపతి పి. పుష్పమ్మ, శ్రీ ఎన్. యతిరాజారావు.

పేదరికం నిర్మూలనకు సమసమాజ స్థాపనే ఏకైక పరిష్కారమార్గం

కేంద్ర మంత్రి కె. వి. రఘునాథరెడ్డి వివరణ

వరంగల్, నవంబర్ 7 (పి.టి.ఐ)

పేదరికంలో మగ్గుతున్న ప్రజలసమస్యలను సమ సమాజస్థాపన ఏకైక పరిష్కార మార్గమని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి మొన్నఇక్కడఅన్నారు.

పార్టీ వ్యతిరేక ఉద్యమం సంవర్ధంగా వరంగల్‌లో జరిగిన ఒక బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. దేశంలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా జరిపే పోరాటానికి నేతృత్వం కొలిచలను, కార్మిక వర్గాన్ని మధ్య తరగతి ప్రజలను సమీకరించడం విద్యావంతుల కర్తవ్యమని ఆయన అన్నారు.

దేశజనాభాలో మెజారిటీవర్గం ప్రజలు పేదవారని, వారికి కనీస సౌకర్యాలియినా కల్పించవలసిన అవసరంఉన్నదనీఆయన అన్నారు. దేశప్రజలసమున్నతరణకే ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు.

రాజకీయ పార్టీలన్నీ తమ తమ పార్టీ పరిధులను అధిగమించి, దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

15వేల జనాభాగల అన్నిగ్రామాలకు పక్కారహదారులు

కేంద్ర ప్రభుత్వ పథకం

కలకత్తా, నవంబరు 7 (యు.ఎన్.ఐ)

గ్రామీణ ఆర్థికవ్యవస్థ పునరుద్ధీపంపజేయడానికి వీలుగా 15 వేల అంతకుపై బడిన జనాభాగల అన్నిగ్రామాలకు వర్షాకాల ప్రమాణాలంలోగా పక్కారహదారి సౌకర్యం కల్పించాలని కేంద్రం నిర్ణయించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

ఈ పథకం మేరకు కోస్తాతీరంలోని లోతట్టుప్రాంతాలలోను, గిరిజనప్రాంతాలలోను 15 వేలకు తక్కువ జనాభా ఉన్న గ్రామాలకుకూడా పక్కారహదారులుచేయడం జరుగుతుందని అవర్గాలు పేర్కొన్నాయి. 'కనీసావసరాల పథకం' క్రింద కేంద్రం తలపెట్టిన ఈ కార్యక్రమానికి ఏ ఏడాదికి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గ్రామీణ రహదారిపథకాల మేరకు జిల్లాలవారీ రహదారుల పటాలను తయారుచేయాలని కేంద్రం అన్నిరాష్ట్ర ప్రభుత్వాలను సూచించింది.

దేశంలో 1952–1964 మధ్య సమాజ పికాసు పథకాలు క్రమదాన పథకాలక్రింద 293000 కిలోమీటర్ల రోడ్లను వేయడం జరిగింది.

దొంగతనాలు పరిగిన రిజిస్టారాలకు జైలుశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 7

దొంగతనాలు ప్రారంభించిన 18 సంవత్సరాల వయస్సుగల రిజిస్టారాలకు జైలుశిక్ష వేశారు.

పాతనగరంలోని ఖాజీవసీమ్ నివాసి సయ్యద్‌సిరాజ్ తొమ్మిది దొంగతనాలు చేశాడు. సాలార్‌పురా, చార్‌మినార్, బంజారాహిల్స్, మొగల్‌పురా, హుసేనీఆలం పత్రికానగర్ ప్రాంతాలలో నాలుగు రేషన్ దుకాణాలు, నాలుగుఇండ్లు, ఒక బట్టల దుకాణంలో దొంగతనాలు చేశాడు. అతన్ని ఇటీవల పోలీసులు అరెస్టుచేసి కేసుపెట్టగా నేరాలు రుజువై జైలుశిక్ష పడింది.

కంట్రోలు వస్త్రాలు నిల్వ పెరగకుండా చర్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 7

కంట్రోలు వస్త్రాలు నిల్వపెరగకుండా నిరోధించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తైకొన్నది.

వయోజన విద్యా వ్యాప్తిలో ప్రధాని కృషికి అంతర్జాతీయ అవార్డు

చికాగో, నవంబరు 7 (పి.టి.ఐ)

వయోజన విద్యావ్యాప్తికి గణనీయమైన సేవ చేసిన మహిళలపట్ల గౌరవపురస్సరంగా అమెరికా జాతీయ వయోజన విద్యా సంఘం అధ్వర్యంలో నిన్నఇక్కడ జరిగిన సభలో అంతర్జాతీయ అవార్డును మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి బహూకరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఏషియా అమెరికాలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్.కౌల్ ఈ అవార్డును స్వీకరించారు.

సంఘం అధ్యక్షుడు గ్రేస్ హెలెన్ నుండి దుస్సాన్నదూలేని ఈ అవార్డును శ్రీ కౌల్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వతెన స్వీకరిస్తుండగా ప్రేక్షకులలో కిటకిటలాడుతున్న ఆ సభలో అందరూ హర్షధ్వానాలు చేశారు.

వయోజనుల్లో నిరక్షరాస్యతను రూపుమాపడానికి చేస్తున్న కృషికై తనకు ఈ అవార్డు ఇవ్వాలని నిర్ణయించడం అమెరికా వయోజన విద్యాసమితి తనను విశేషంగా గౌరవించడమేనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ అవార్డునకు తన అంగీకారం తెలియజేస్తూ పంపిన లేఖలో పేర్కొన్నారు.

ఉపగ్రహాలద్వారా టెలివిజన్ కార్యక్రమాల ప్రసారంవల్ల మారుమూల గ్రామాలలో సైతం విద్యావ్యాప్తి సాంఘిక అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడానికి అవకాశం కల్పించి ప్రజలలో ఎంతో ఆసక్తిని, ఉల్లాసాన్ని కలిగిస్తున్నదనీ, ఇండియా దేశంలో కృషి చేస్తున్న నవసమాజ నిర్మాణ కార్యక్రమంలో ఇది భాగమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ లేఖలో వివరించారు.

తమ ప్రగతిపథంలో వయోజన విద్యావ్యాప్తి మొదటి అడుగు అన్నారామె. "ఈ విద్యా కార్యక్రమం అమలునకు అనేకశం కలిగించిన అమెరికా సాంకేతిక విజ్ఞానానికి, ఉదారతనూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అమెరికా ఉపగ్రహాన్ని భారత దేశంలో విద్యా కార్యక్రమాలకై ఉపయోగించుకోనడ్గిగడంవివిధ దేశాల మధ్యగల సహకారానికి నిదర్శనం" అన్నారు.

వేగన వర్క్‌షాప్ జూన్ నుండి ప్రారంభం

విజయవాడ, నవంబరు 7 (యు.ఎన్.ఐ)

రాయనపాడువద్ద నిర్మాణంలో ఉన్న బ్రాడ్‌గేజ్ వేగన్లమరమ్మతు వర్క్‌షాపు వచ్చే జూన్‌లో పని ప్రారంభించగలదని దక్షిణమధ్యరైల్వే జనరల్‌మేనేజర్ శ్రీ కె.ఎన్. రాజన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ వర్క్‌షాపులో మొదట్లో రోజుకు నాలుగు వేగన్లవంతున మరమ్మతు చేయగలరని ఆయన చెప్పారు.

హూలీ–రేణిగుంట వర్క్‌షాప్ డిసెంబర్ నాటికి తిరుపతివరకు వెళ్ళుతుందన్నారు.

తుంగతుర్తి సమితి బడ్జెటుకు అమోదం

సూర్యాపేట, నవంబర్ 7

1975–76 సంవత్సరానికి జరిగిన ఖర్చు సు. 1976–77 సంవత్సరానికి బడ్జెటు అంచనాలను తుంగతుర్తి పంచాయితీసమితి ఇటీవల సర్వసభ్య సమావేశంలో ఆమోదించింది. హరిజనులకు ఇండ్లస్థలాలకుపంపిణీ, రైతులసేకరణ సిబంధనలకుసడలిస్తూ ప్రభుత్వం చేసిన ఆర్డినెన్సుగురించి సమితి విస్తరణ అధికారి శ్రీ ఎం. రామసుబ్బారావు వివరించారు. సమావేశానికి ఎం.ఎల్.ఏ. శ్రీ జి. వెంకటనరసయ్య హాజరయ్యారు.

వయోజన విద్యా వ్యాప్తిలో ప్రధాని కృషికి అంతర్జాతీయ అవార్డు

చికాగో, నవంబరు 7 (పి.టి.ఐ)

వయోజన విద్యావ్యాప్తికి గణనీయమైన సేవ చేసిన మహిళలపట్ల గౌరవపురస్సరంగా అమెరికా జాతీయ వయోజన విద్యా సంఘం అధ్వర్యంలో నిన్నఇక్కడ జరిగిన సభలో అంతర్జాతీయ అవార్డును మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి బహూకరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఏషియా అమెరికాలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్.కౌల్ ఈ అవార్డును స్వీకరించారు.

సంఘం అధ్యక్షుడు గ్రేస్ హెలెన్ నుండి దుస్సాన్నదూలేని ఈ అవార్డును శ్రీ కౌల్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వతెన స్వీకరిస్తుండగా ప్రేక్షకులతో కిటకిటలాడుతున్న ఆ సభలో అందరూ హర్షధ్వానాలు చేశారు.

వయోజనుల్లో నిరక్షరాస్యతను రూపుమాపడానికి చేస్తున్న కృషికై తనకు ఈ అవార్డు ఇవ్వాలని నిర్ణయించడం అమెరికా వయోజన విద్యాసమితి తనను విశేషంగా గౌరవించడమేనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ అవార్డునకు తన అంగీకారం తెలియజేస్తూ పంపిన లేఖలో పేర్కొన్నారు.

కౌలుభూమి కాజేయాలని హత్యకు యత్నించినడాక్టర్ పైఅభియోగం

హైదరాబాద్, నవంబర్ 7 (పి.టి.ఐ.)

హత్య చేయడానికి ప్రయత్నించినవారు ఆరోపిస్తూ డాక్టర్ పి. అనంద్‌పై పోలీసులు నగర మెజిస్ట్రేట్ కోర్టులో మెట్రోపాలిటన్ అధికారి దాఖలుచేశారు.

పోలీసులు అధికారి ఇలా ఉంటే డాక్టర్ ఆనంద్ వెలిబెరిగారు, అల్లోపతి వైద్యులలో పట్టాలు పుచ్చుకున్నారు. ఇంతకు కొత్తగూడెం తాలూకా ఎయిరాయి గ్రామములో ఒక ఫిడవరాలు ప్రాంతం సంపాదించి గత ఏడాదినుండి అచ్చ నూనెలు తయారుచేస్తున్నారు. ఇతనివద్దనున్న 40 సంవత్సరాలు.

ఆయనకు 27 ఏళ్ళ వయస్సుగల శరత్‌బాబు అనే ఒక్కడు ముఖ్యుడుగా ఉన్నాడు. అతడు హైదరాబాద్‌లోని మెహదిపట్నంలో ఉంటున్నాడు.

డాక్టర్ ఆనంద్, హైదరాబాద్ పట్టణంలో శరత్‌బాబు ఉంటున్నదోనని వెతికి చేస్తుంటారు.

గత నెలలో డాక్టర్ ఆనంద్ హైదరాబాద్ వచ్చాడు. మహమూదాగారాక తీసారి అతడు ఒక హోటల్‌లో బసచేశాడు. గత నెల 18వ తేదీన అతడు హోటల్‌నుండి శరత్‌బాబు గదికివెళ్ళి అర్ధరాత్రి నిద్రమత్తులోనున్న శరత్‌బాబుపై పిస్టళ్ళతో అస్తిత్వ రాయలనే కోరికతో అల్లరిగా సమయంలో మెడకొని శరత్‌బాబును మార్పిచూ ఇంజక్షన్ ఇవ్వడానికి ప్రయత్నించాడు.

అయితే శరత్‌బాబు నిద్రపోకుండా శరత్‌బాబు నిద్రమెలుకొని డాక్టర్ పై తిరగబడ్డాడు. డాక్టర్ ఆతణ్ణి ఇంజక్షన్‌లో మోచి స్పృహ తప్పించాడు.

ఇంతలో శరత్‌బాబు పొరుగువారు మేలుకొని కేకలువేశారు. అయితే డాక్టర్ ఆనంద్ పారిపోవడానికి వీలు పడలేదు. శరత్‌బాబును రాసు పిడిదిచేసిన హోటల్‌కు లాగుకుపోయారు. అయితే డాక్టర్ ఆనంద్ తన పనిముగించుకొని అక్కడి నుండి పారిపోయేలోగా పరుగెత్తి అతడ్ని పట్టుకుపోయి పోలీసు స్టేషన్‌లో రిపోర్టు చేశారు. పోలీసులు పోలీసు డాక్టరును పట్టుకున్నారు. పోలీసు డిప్యూటీ కమిషనర్ ఎస్. ఎస్. మూర్తి ఆధ్వర్యంలో ఆసిఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్. ఎన్. ఎస్. రెడ్డి కేసును దర్యాప్తు చేశారు.

తుంగతుర్తి సమితి బడ్జెటుకు అమోదం

సూర్యాపేట, నవంబర్ 7

1975–76 సంవత్సరానికి జరిగిన ఖర్చు సు. 1976–77 సంవత్సరానికి బడ్జెటు అంచనాలను తుంగతుర్తి పంచాయితీసమితి ఇటీవల సర్వసభ్య సమావేశంలో ఆమోదించింది. హరిజనులకు ఇండ్లస్థలాలుపంపిణీ, రైతులసేకరణ సిబంధనలకుసడలిస్తూ ప్రభుత్వం విడుదలచేసిన ఆర్డినెన్సుగురించి సమితి విస్తరణ అధికారి శ్రీ ఎం. రామసుబ్బారావు వివరించారు. సమావేశానికి ఎం.ఎల్.ఏ. శ్రీ జి. వెంకటనరసయ్య హాజరయ్యారు.

సయెమ్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

దాల్చలేదు. నిన్న పునర్నిర్మించిన ఒక కట్టడాలేవీ నేడు తిరిగి తెరిగిపోయాయి. వారణాసి విదారంగా ధారా కంకర్తా నగరాలమధ్య రెండోదాన్ రైల్లు తెరిగిపోయాయి.

కలకత్తాధారా మధ్య బంగ్లాదేశ్ టూరిస్ట్ సర్వీసులు నేడు అయిదవరోజు రాకపోకలు సాగిస్తున్నాయి.

ధారా నగరంలో కీలక ప్రదేశాల్లో రాకపోకలు ఉంచిన సైనిక దళాలు తిరిగి తమ తమ శిబిరాల్లోకి వెళ్ళిపోవలసిందిగా ఉత్తర్వులు జారీచేసినట్టు బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది.

బంగ్లాదేశ్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ నిన్న తనపదవికి రాజీనామాచేశారు. నిన్న అధ్యక్షుడుగా ఎ. ఎం. సయీద్ ఎ. టి. ఎం. మహమూద్‌హుసేన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని బంగ్లాదేశ్ రేడియో నిన్న రాత్రి ప్రకటించింది. కొత్తప్రధానన్యాయమూర్తి ఇవాళ ప్రమాణ స్వీకారం చేయాలి. కాని అలాంటి ఇంకేమీ లేదు.

సుప్రీంకోర్టు తీర్పు

(1వ పేజీ తరువాయి)

ప్రారంభిస్తే మధ్యాహ్నం 3–30కి తీర్పులు చదవడం పూర్తయింది.

న్యాయమూర్తి శ్రీ ఖన్నా ఈ కేసులో వాదించిన న్యాయవాదులందరినీ అభినందించారు. ఈ కేసును కేవలం న్యాయశాస్త్ర దృష్ట్యా పరిశీలించవలసి వారు తీర్పుదారని శ్రీ ఖన్నా అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సుప్రీంకోర్టులో తన తరపున వాదించిన న్యాయవాదులందరినీ కలుసుకొనిఅభినందించారు కోర్టు తీర్పుచెప్పడం పూర్తయిన తరువాత ఈన్యాయవాదులు శ్రీమతి గాంధీ ఇంటికి వెళ్ళారు.

సుప్రీం కోర్టు తీర్పుపట్ల సర్వత్రా హర్షం, సంతోషాలతోనూ వెల్లివిరిశాయి.

ఢిల్లీలో ప్రధాని నివాసం వద్ద చేరిన అపార సోవాలమూ ఇందిరాగాంధీకి జై అంటూ నినాదాలుచేస్తూ స్వాగతంచేశారు.

కొందరుఆనందంతో పిల్లలుపు మిఠాయి పంచిపెట్టారు.

పొదుంటూరులో పాలపొడి ఫ్యాక్టరీ

(1వ పేజీ తరువాయి)

ఉంటుంది.

గ్రామీణ అభివృద్ధి సహకారసంస్థలకు సహాయమంత్రి శ్రీ ఎస్. వెంకట్రామిరెడ్డి నేడు పత్రికావిలేకరులకు ఈ సమాచారం తెలిపారు. విజా, ఓడలోటీగ్ మొదలగు పాలు ఆహారపదార్థాల తయారీదారులైన జనరల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సంస్థఅయిన మిల్క్‌ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ (పంజాబ్‌కి) భారత ప్రభుత్వం ఈపరిశ్రమను నెలకొల్పడానికి అనుమతిపత్రాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు. రాయలసీమలోని పైదుబాటులో పాలు ఆహారపదార్థాల పరిశ్రమను ఏర్పాటు చేసే ప్రతిపాదనను కూడా ఈ సంస్థపరిశీలిస్తుందని మంత్రి చెప్పారు.

ఆంధ్ర